క్లుప్తంగా

కళాశాలకు నూతన భవనం నిర్మించాలి



బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లోని మధుమాలాంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించడానికి కృషి చేయాలని డీఐఈవో రవికుమార్‌ను ఏబీవీపీ నాయకులు కోరారు. వారు ఆదివారం డీఐఈవోను కలిసి సన్మానించారు. ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. మధుమాలాంఛ కళాశాల పూర్వ విద్యార్థి అదే కళాశాలకు ప్రిన్సిపాల్‌గా బదిలీపై రావడం, డీఐఈవోగా ఉండడం అభినందనీయం అన్నారు. వారు కళాశాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నాయకులు ఇండ్ల సూర్యకుమార్, లక్ష్మణ్ చౌహాన్, శివకుమార్ యాదవ్, వినోద్, రమేష్ తదితరులు ఉన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



వర్ని: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ ఆరోపించారు. చందూరు మండల కేంద్రంలో ఆదివారం పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు పంట నష్టపరిహారం ఇస్తామని చెప్పి కాంగ్రెస్ నాయకులు ఇప్పటివరకు ఇవ్వకుండా మొఖం చాటేస్తున్నారన్నారు. రైతులకు, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఒక్కరికి కూడా ఇప్పటివరకు రైతుబంధు పైసలు ఇవ్వలేదన్నారు. రుణమాఫీ కానీ రైతులు ఎవరిని అడగాలో తెలియక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, మండల అధ్యక్షుడు విఠల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అర్కల సాయరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరెడ్ల నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శులు గణేష్‌సింగ్, చరణ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజు రెడ్డి, సుమంత్‌రెడ్డి, సాహిత్ రెడ్డి, తోట రాజు, గాండ్ల శ్రీనివాస్, కృష్ణమూర్తి, షకీల్ పాల్గొన్నారు.

గోవులను రక్షించాలి



ఆర్మూర్‌టౌన్: గోవులను రక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని వీహెచ్‌పీ రాష్ట్ర గోరక్ష సంఘ నాయకులు ఈసంపల్లి వెంకన్న అన్నారు. పట్టణంలో ఆదివారం కరీంనగర్, వరంగల్, ఇందూర్ జిల్లాల వీహెచ్‌పీ గోరక్ష విభాగం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందువులు గోమాతను పూజించాలన్నారు. గోమాతలో అన్ని దేవతలు ఉంటారని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి కమిటి గో ఉత్పత్తులు, గోఆధారిత వ్యవసాయం, గోమాతపై అవగాహన, భవిష్యత్ కార్యచరణపై అవగాహన కల్పించారు. నాయకులు రాధాకృష్ణరెడ్డి, శ్రీధర్, కార్యదర్శి గాజుల దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై గుంతల పూడ్చివేత



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఆదివారం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ కాలనీ–సమైక్య కాలనీ' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీలోని రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చివేశారు. పరిసరాలను శుభ్రం చేశారు. కమిటి ప్రతినిధులు సుంకేశ్రీనివాస్, కొక్కెర భూమన్న, శివరాజ్‌కుమార్, ఎర్ర భూమయ్య, ఎల్‌టి కుమార్, కొంతరాజు పాల్గొన్నారు.

స్వర్ణామృతప్రాశన పంపిణీ



నందిపేట్ (ఆర్మూర్): నందిపేట మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆశ్రమంలో ఆదివారం చిన్నారులకు ఆశ్రమ కమిటీ సభ్యులు స్వర్ణామృతప్రాశన మందు పంపిణీ చేశారు. స్వర్ణామృతంతో పిల్లల్లో మేధాశక్తితో పాటు చురుకుదనం కలుగుతుందని వారు తెలిపారు.

కుక్కల బెడద తప్పేదెప్పుడు?

- గ్రామాల్లో గుంపులుగా సంచరిస్తూ.. ప్రజల వెంటపడుతున్న వైనం
- బయటకు వెళ్లాలంటే జంకుతున్న జనం
- పట్టించుకోని అధికారులు



బాల్కొండలో గుంపులుగా సంచరిస్తున్న వీధి కుక్కలు

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఉదయం నుంచే గుంపులు, గుంపులుగా రోడ్లపై సంచరించడంతో ప్రజలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఒంటరిగా రోడ్డు గుండా వెళ్తుంటే, వెంబడించి కరుస్తున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే సమయంలో కుక్కల బెడద ఎక్కువకావడం ప్రజల్లో ఆందోళన రెండింతలు అయింది. పల్లెల్లో పిల్లలు సైకిల్‌పై పాఠశాల నుంచి నుంచి ఇంటికి వెళ్తుండగా వెంటపడుతున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు. బాల్కొండ మండల కేంద్రంలో గత పది హేను రోజుల క్రితం ఒక పిల్లాడిని కుక్కలు వెంటాడి కరువబోగ స్థానికులు గమనించి కుక్కను బెదరగొట్టారు. బైక్‌లపై వెళ్తుండగా కూడ వెంటాడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. రాత్రి వేళల్లో వెంటపడి తరమడం వలన పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. బాల్కొండ మండల కేంద్రంలో జాతీయ రహదారి 44పై కుక్కలు గుంపులు గుంపులుగా సంచారిస్తుండటంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లో కుక్కల బెడదను తప్పించాలని ప్రజలు కోరుతున్నారు.

తీవ్ర ఇబ్బందిగా ఉంది..

గ్రామాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కుక్కలు గుంపులుగా సంచరించడంతో ప్రజలు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. బైక్‌లపై వెళ్లినా వెంటాడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కలను వెంటనే బందించి అటవీ ప్రాంతాల్లో వదిలి వేయాలి.

– సింధుల రాజేందర్, బాల్కొండ

నిండుకుండలా చెక్‌డ్యాంలు

వేల్పూర్: రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలకు వేల్పూర్ మండలంలో పెద్దవాగు, కప్పలవాగుపై ఉన్న చెక్‌డ్యాంలు వరద నీటితో నిండు కుండల్లా మారాయి. జూలై రెండో వారం వరకు కూడా లోటు వర్షం వల్ల చెక్‌డ్యాంలలో నీరు లేక బోరుబావులు ఎత్తిపోయే పరిస్థితికి చేరాయి. తర్వాత వర్షాలు నిరంతరంగా కురుస్తుండటంతో వరదనీరు చేరి చెక్‌డ్యాంలు నిండాయి. పెద్దవాగు, కప్పలవాగులపై వేల్పూర్ మండలంలో 18 గ్రామాలు ఉండగా సుమారుగా పది చెక్‌డ్యాంలు ఉన్నాయి. వీటికి తోడు మిగతా గ్రామాలకు సైతం చెక్‌డ్యాంలలో నిల్వ ఉండే నీటివల్ల భూగర్భజలాలు అందుతాయి. వర్షాకాలంలో ఒక్కసారి వరద ప్రవహిస్తే ఖరీఫ్ పంటకు పరిపోయేంత నీరు బోరుబావులలో చేరుతుంది. చెక్‌డ్యాంలు నిర్మించడం వల్ల వాటిలో నిల్వ ఉండే నీటితో ఎండాకాలం వరకు బోరుబావుల్లో నీరు పుష్కలంగా లభిస్తుంది. మండలంలో సుమారు ఎనిమిది వేల బోరుబావులు ఉంటాయాని సమాచారం. వ్యవసాయమంతా బోరుబావులపైనే ఆధారపడి సాగుతుంది. ఎట్టకేలకు చెక్‌డ్యాంలు నిండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వేల్పూర్ వద్ద నిండుకుండలా మారిన చెక్‌డ్యాం

మోదీ, మందకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం





కల్లూర్కిలో మోదీ, మందకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు.. సోంపూర్‌లో..

బోధన్‌రూరల్: మండలంలోని కల్లూర్కి గ్రామంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలుపుతూ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో నాయకులు సంబురాలు నిర్వహించారు. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ క్షీరాభిషేకం నిర్వహించారు. నాయకులు సోనాయి చంద్రయ్య, తుడుంబాబు, మాజీ సర్పంచ్ మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

వర్ని: పోతంగల్ మండలం సోంపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై వారు హర్షం వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకం నిర్వహించారు. నాయకులు పోచిరాం, నాగురావు, మారుతి, బూరె శంకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై అప్పీల్‌కు వెళ్తాం



బోధన్‌లో ధర్నా నిర్వహిస్తున్న మాల మహానాడు నాయకులు

- మాల మహానాడు నాయకులు
- బోధన్‌లో ధర్నా

బోధన్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, తీర్పుపై అప్పీలుకు వెళ్తామని మాల మహానాడు నాయకులు అన్నారు. ఈమేరకు ఆదివారం బోధన్‌లో మాల మహానాడు డివిజన్ కమిటీ అధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నీరడి ఈశ్వర్ మాట్లాడుతూ.. వర్గీకరణ తీర్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆరోపించారు. తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ బిల్లు పెట్టి అమలు చేస్తామని ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. బిల్లు పెడితే ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇదే సుప్రీంకోర్టు 2004లో వర్గీకరణ చెల్లదని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. 7 కాదు, 9 లేదా 11మంది న్యాయమూర్తుల ధర్మాసనంతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తామన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాలలంతా ఐక్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే మీరు ఇచ్చే ప్రతిఫలం ఇదేనా అని ప్రశ్నించారు. తెలంగాణలో వర్గీకరణ బిల్లు పెడితే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గ్రామాల్లో తిరగకుండా అడ్డుకుంటామని తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ వర్గీకరణపై సుప్రీంకోర్టు అనుకూల తీర్పు వెనుక మోదీ, చంద్రబాబు కుట్ర ఉందని విమర్శించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌రావు, నీరడి రవి, డివిజన్ ప్రతినిధులు శ్రావణ్‌కుమార్, కారం స్వామి, సూర్యకాంత్, డస్కో సాయిలు, పల్నాటి యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని విద్యానగర్‌కాలనీలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా లయన్స్ సభ్యులుఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టుకొని శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, సభ్యులు రాఫియోద్దీన్, అంబల్ల తిరుపతి, ద్యాగ ఉదయ్, వెంకటరమణ, ప్రభునాథ్ మల్లేష్, పాల మధుకర్, చిట్టి రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, పూల శ్రీనివాస్, గణేష్ రెడ్డి, శైలేష్ పాల్గొన్నారు.



వర్ని : మోస్రా మండల కేంద్రంతో పాటు గోవూర్, చింతకుంట, తిమ్మాపూర్ గ్రామాలలో స్థానిక యువకులు ఆదివారం ఫ్రెండ్‌షిప్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కేక్స్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపుకున్నారు.

పోరాటాలే ప్రభుత్వాలను కదిలిస్తాయి

ఖలీల్‌వాడి: ప్రజా సమస్యలపై పోరాటాలే ప్రభుత్వాలను కదిలిస్తాయని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నగర పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా మాత్రమే ప్రభుత్వాలను వంచగలుగుతామని అన్నారు. పేదలకు అవసరమైన కూడు, గూడు, గుడ్డ కల్పించడంలో ప్రభుత్వాలు సరైన విధానాలు అనుసరించకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోయి పేదరికం పెరిగిపోతుందన్నారు. నాయకులు వెంకట్‌రాములు, సుజాత, రాములు, అనసూయ, లక్ష్మీ, గోవర్ధన్, శంకర్ ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఖలీల్‌వాడి: నగరంలోని కోటగల్లిలో ఆదివారం నిర్వహించిన పీవోడబ్ల్యూ మహాసభలో నిజామాబాద్ నగర కమిటీ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. నగర అధ్యక్షురాలుగా నీలం లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా ఆకుల సబిత, ప్రధా న కార్యదర్శిగా గొంట్యాల సంజన, సహాయ కార్యదర్శిగా శాంతక్క, కోశాధికారిగా పొన్ను మానస, కార్యవర్గ సభ్యులుగా ఉమారాణి, రా జ్యలక్ష్మి, తంకడి రేఖ, మశాల్కర్ సురేఖ, అనంతక్క, వనమాల మాధవి, గంగా, పావని, లక్ష్మి ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ తెలిపారు. అంతకు ముందు నగరంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని పలు తీర్మానాలు చేశారు.

ప్రభుత్వ కొలువులు సాధించిన యువకులు



బీమ రాజ్‌కుమార్

వేల్పూర్ : వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన బీమ రాజ్‌కుమార్ మిషన్ భగీరథలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా ఎంపికయ్యారు. ఇటీవల వెలువడిన ఏఈఈ పరీక్ష ఫలితాల్లో రాజ్‌కుమార్ ఉత్తమ ప్రతిభ చాటడంతో ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైనట్లు రాజ్‌కుమార్ ఆదివారం తెలిపారు.

కమ్మర్‌పల్లి మండలంలో..



కాడు మహేష్

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లికి గ్రామానికి చెందిన కొడు మహేష్ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించాడు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, కమిషనర్ గౌతం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఇందులో భాగంగా మహేష్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా (జోన్–2) సీఎం చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని అందుకున్నారు.

నవీపేట మండలంలో..



నవదీష్‌గౌడ్

నవీపేట: మండలంలోని నాగేపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ అబ్బగోని జ్యోతి లక్ష్మీనారాయణ దంపతుల కుమారుడు నవదీష్‌గౌడ్ ప్రయివేటుగా ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలిచాడు. ఎంటెక్ పూర్తి చేసిన నవదీష్‌గౌడ్ టీసీఎస్‌లో ఉద్యోగం సాధించాడు. అక్కడ ఉద్యోగం చేస్తూనే గ్రూప్1, గ్రూప్4, ఏఈఈ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాడు. ఈక్రమంలో పంచాయతీరాజ్ విభాగంలో ఏఈఈ ఉద్యోగం సాధించాడు.

భీమ్‌గల్ మండలంలో..

భీమ్‌గల్: ఇటీవల వెలువడిని ఏఈఈ ఫలితాల్లో మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన వేముల అరుణ్ పంచాయతీరాజ్ శాఖ లో ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్)(గెజిటెడ్ ఆఫీసర్)గా ఉద్యోగం సాధించారు. విషయం తెలుసుకున్న బాబాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సుర్జీల్ ఆదివారం తమ గ్రామం కాకున్న వేముల అరుణ్‌ను కలిసి, సత్కరిచారు. నాయకులు మేరజ్, కలీమ్, జావీద్, మోయిజ్, ప్రణయ్ ఉన్నారు.

హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి



షబ్బీర్‌అలీకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: నగరంలో ప్రభుత్వ మహిళ వసతి గృహంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు సుభాష్‌జాదవ్ కోరారు. ఈమేరకు ఆదివారం ఆయన నగరంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో ప్రభుత్వ సలహదారుడు షబ్బీర్‌అలీని కలిసి వినతిపత్రం అందజేశారు. వసతిగృహం శిథిలావస్థకు చేరిందని, డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారిందన్నారు. షబ్బీర్‌అలీ స్పందించి హాస్టల్‌ను తనిఖీ చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేసామన్నారు.

నిందితుడిని శిక్షించాలి..

ఖలీల్‌వాడి: నగరంలో ఇటీవల బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు ఆదివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని కలిసి, ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే షబ్బీర్‌అలీ సీపీకి ఫోన్‌లో మాట్లాడి నిందితుడిని కఠినంగా శిక్షపడేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహి శా శిశుసంక్షేమ అధికారిని ఫోన్లో మాట్లాడి బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

ఖలీల్‌వాడి: ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఎరుకుల గిరిజన హక్కుల ఐక్య పోరాట సాధన సమితి (కుద్రు) నాయకులు కోరారు. ఈమేరకు ఆదివారం సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోనేరు సాయికుమార్ నగరంలోని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని కలిసి, విన్నవించారు. అలాగే ఏకలవ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన నాయకులు తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లోని శ్రీ భాషిత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ ఆదివారం తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థినులు లాస్య ప్రియ పరుగు పందెంలో, లావణ్య జావలిన్ త్రోలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా వారిని అభినందించారు.

విద్యార్థినికి సన్మానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కోట నరేష్, గౌతమిల కుమార్తె కోట సిరి ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో 1,437 ర్యాంకు సాధించారు. ఈసందర్భంగా విద్యార్థినిని ఆదివారం సామాజిక సేవకుడు పట్వారి తులసి కుమార్ సన్మానించారు.

జర్నలిస్టులకు వైద్య పరీక్షలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఆదివారం మామిడిపల్లి గంగా ఆస్పత్రి వైద్యులు అమృత్‌రాం రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌లోని జర్నలిస్టులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి మందులను అందజేశారు. అనంతరం వైద్యులను జర్నలిస్టులు సన్మానించారు. వైద్యులు అమృత్‌రాం రెడ్డి, భైరవ



నాథ్, గౌతం రెడ్డి, చంద్రమోహన్, వంశీ కృష్ణ, జర్నలిస్టులు పాల్గొన్నారు.

కోటగిరిలో వైద్యశిబిరం



వర్ని: కోటగిరిలో ఆదివారం అభయహస్తం సొసైటీ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. వైద్యులు ఇంతియాజ్ బేగం, అభయహస్తం ఫౌండర్ మధుకర్, కప్ప రాజయ్య, బాలరాజ్, సాయిలు, ప్రభాకర్, కూచి అరుణ్, నర్సయ్య పాల్గొన్నారు.

బోధన్‌వాసికి లయన్స్ అవార్డు



బోధన్: పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ సెక్రెటరీ సూరాబత్తుని శ్రీనివాస్‌రావు లయన్స్ మెరిట్ అవార్డు అందుకున్నారు. కొంపల్లి కేవీఆర్ కన్వెన్షన్‌లో శనివారం రాత్రి లయన్స్ క్లబ్ ఇంటర్నేషల్ 320 మల్టిపుల్ 2023–24 అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాస్‌రావుకు అవార్డును అందజేశారు. క్లబ్ 320డీ డిస్ట్రిక్ గవర్నర్ పోలవరం లక్ష్మికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

హైమాస్ట్ లైట్ల వితరణ

బాల్కొండ: ముప్కాల్‌లో నిర్మించిన ఇండోర్ స్టేడి యం కోసం ఆదివారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సామవెంకట్‌రెడ్డి సుమారు రూ.30వేల విలువ గల హైమాస్ట్ లైట్లను వితరణ చేశారు. నాయకులు గంగాధర్, అంజయ్య, స్థానికులు పాల్గొన్నారు.

నియామకం

బోధన్: బోధన్‌కు చెందిన యువ న్యాయవాది ఈశ్వర్ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు ఆదివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య నియమాక పత్రాన్ని జారీ చేశారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

వర్ని: మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన పెండింగ్ బిల్లులు, కార్మికులకు వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. కోటగిరి మండలం కొత్తపల్లి పాఠశాలలో నాణ్యత లోపించిన భోజనం పెట్టడంపై ట్విట్టర్‌లో ఆయన ప్రభుత్వంపై మండిపడుతూ ట్వీట్ చేశారు. గత కొన్ని నెలలుగా వారికి బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు సరైన భోజనాన్ని పెట్టలేకపోతున్నారన్నారు.

సమాచారం..

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు.

శ్రీ చక్రేశ్వర ఆలయంలో..

బోధన్‌రూరల్: పట్టణంలోని శ్రీ చక్రేశ్వర ఆలయంలో నేటి నుంచి శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి సెప్టెంబర్ 4 వరకు ఆలయంలో నిత్యం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, భక్తులు నిర్దేశిత రుసుముతో నిత్యం ప్రత్యేక పూజ, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొనవచ్చునని తెలిపారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	రాయన్ (తెలుగు) – 12.15, 7.10 కల్కి 2898 ఏడీ (తెలుగు) – 3.25, 10.20
స్క్రీన్-2 –	డెడ్‌పూల్ 3డీ (తెలుగు)– 10.00, 4.00, 10.00, బడ్డీ (తెలుగు) 1.00, 7.00
స్క్రీన్-3 –	యావరేజ్ స్టూడెంట్ నాని (తెలుగు) – 1.45, –తిరగబడర సామీ (తెలుగు) 7.20,– రాయన్ (తెలుగు) 10.30
స్క్రీన్-4 –	శివం భజే (తెలుగు) – 11.00, 1.45 7.35, 10.20. ఉషా పరిణయం (తెలుగు) 4.30